# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

26 మే,2025 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in







### జూన్ 2న 5 లక్షల మంది యువతకు

# యువ వికాస శాంక్షన్ లెటర్లు

- హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి ఎస్ఎల్‌బిసి సమావేశం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 25:** 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం, ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి బ్యాంకింగ్ రంగం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి పథకం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చాం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకానికి 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపేనా ఇస్తున్నది చదువుకొని ప్రజ్ఞ పాటవాలు మేధస్సు కలిగిన యువతను ఖాళీగా వదిలేస్తే సమాజానికి మంచిది కాదు. అందుకని వారిని ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర జిడిపి పెరిగే విధంగా ఈ పథకం రూపకల్పన చేశాం జూన్ రెండున ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తున్నాం. నిర్దేశించుకున్న ఈ లక్ష్యాన్ని అనుకున్న సమయంలోగా చేరుకోవడానికి బ్యాంకర్లు తగిన తోడ్పాటు అందించాలి. అన్ని బ్యాంకుల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లాలి ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నది. ఇందులో ఉద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నది. ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం 21 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీకి సంబంధించిన డబ్బులను బ్యాంకుల్లో జమ చేశాం రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నాం. రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తున్నది. అడవిలో అనాదిగా ఇబ్బందులు పడుతున్న అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాస పథకం తీసుకొచ్చింది 12600 కోట్ల రూపాయలతో అటవీ ప్రాంతంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొంది ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకువచ్చే నూతన పథకాన్ని ప్రారంభించాం మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నది ఈ ఏడాది మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 20,000 కోట్ల పైగా ఇచ్చాం. రానున్న ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు మహిళలు వ్యాపారం చేసుకోవడానికి కావలసిన అనేక మార్గాలను కూడా ప్రభుత్వమే చూపిస్తున్నది ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టిసి సంస్థలో అద్దెకు నడిపించడం, మహిళలతో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయించడం లాంటి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నాం రాష్ట్ర ప్రభుత్వం న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చి 2030 సంవత్సర నాటికి రాష్ట్రంలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక ప్రకారం గా ముందుకు వెళ్తున్నాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవ వనరులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ముందుకు వెళుతున్నది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ప్రోత్సహిస్తూ విద్యావంతులైన మానవ వనరులను పెద్ద ఎత్తున ఈ సమాజానికి అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం పరిశ్రమల్లో పనిచేయడానికి కావలసిన ట్రైనింగ్ ఇందులో ఇప్పిస్తాం ప్రభుత్వం మూసి పునర్జీవం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నది ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన అనేక రకాలైన క్లస్టర్ తో పారిశ్రామికీకరణ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం

### ఏపీకి ఒక నీతి.. తెలంగాణకు

# మరొక నీతా

- మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 25:** తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ద్రోహం చేస్తోందని, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకుండా.. అనుమతులు లేని ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం నిధుల వర్షం కురిపిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి.. ఏపీ నిర్మిస్తున్న గోదావరి బంకచర్లను ఆపాలన్నారు. లేకుంటే.. ఢిల్లీలో సీడబ్ల్యూసీ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని అన్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి.. తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని, ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి.. గోదావరి బంకచర్లను ఆపాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసులు వేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

**రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, సాగునీటి ప్రయోజనాలు కాపాడ టం లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. మౌనంగా ఉండి.. సీఎం రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తెచ్చుకుంటే.. చంద్రబాబు 2018లో కేంద్ర జలవనరులకు లేఖ రాశారని, దిండి, పాలమూరు రంగారెడ్డికి అనుమతులు ఇవ్వొద్దని చంద్రబాబు లేఖలు రాశారని అన్నారు. అనుమతులు లేకుండా.. ఏపీ ప్రాజెక్టులు కడుతోందన్నారు. ఏ అనుమతి లేకుండా..గోదావరి బంకచర్ల ప్రాజెక్టును ఏపీ నిర్మిస్తోందని, కేంద్రం తన చేతుల్లో ఉందని.. ఏపీ ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘిస్తోందని హరీష్ రావు అన్నారు.

**తెలంగాణకు నష్టం జరుగుతుంటే..**

తెలంగాణకు నష్టం జరుగుతుంటే.. సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే నీతీ ఆయోగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించలేదని విమర్శించారు. మీటింగ్ కు వెళ్ళనన్న ముఖ్యమంత్రి.. ఆయోగ్ మీటింగ్‌లో అందరి కంటే ముందే కూర్చున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ ప్రయోజనాలు పట్టవా అని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. అన్ని పార్టీ నేతలను కిషన్ రెడ్డి ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్ళాలని హరీష్ రావు అన్నారు.

ఏపీకి ఒక నీతి.. తెలంగాణకు మరొక నీతి అన్నట్లు కేంద్ర ప్రభుత్వం వ్యహరిస్తోందని, ప్రాజక్టుల నిర్మాణానికి రూ. లక్ష 60 వేల కోట్లు ఏపీకి కేంద్రం ఇస్తోందని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరానికి అన్ని అనుమతులు ఇచ్చాక.. ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసిందని.. మంత్రి ఉత్తమ్.. ఉత్తిత్తి మాటల వలన.. ఈ ఏడాది తెలంగాణ 65 టీఎంసీల నీటిని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. మళ్ళీ జలదోపిడీ మొదలైందని, గతంలో కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతకాని తనం వలన 200 టీఎంసీల గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతోందని, గోదావరిపై తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అడ్డుకుంటోందని హరీష్ రావు ఆరోపించారు.

## ఉస్మానియా అభివృద్ధికి సహకరించడం సింగరేణికే గర్వకారణం: సీఎండీ ఎన్. బలరామ్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 25:** వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తరగతి గదుల నిర్మాణానికి సహకరించడం తమ సంస్థకు ఎంతో గర్వకారణంగా ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యారంగాన్ని ఆధునికీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ వస్తోందని అన్నారు. ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖలో దాదాపు రెండు కోట్ల రూపాయల సింగరేణి సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన తరగతి గదుల కాంప్లెక్స్‌ను ఆయన యూనివర్సిటీ ఉప కులపతి కుమార్ మొలుగారంతో కలిసి ప్రారంభించారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి కూడా పూర్తిస్థాయిలో సహకరించిందని, అలాగే ప్రస్తుత ఉస్మానియాలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో సింగరేణి తరపున అధ్యాపకులను కేటాయించిందని, ప్రొఫెసర్ ఛైర్ పథకం కింద నిధులు కూడా కేటాయించిన విషయాన్ని ఎన్.బలరామ్ గుర్తుచేశారు

## హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుముల జగన్‌కి ఘన సన్మానం



**రామగిరి, మే 25 నవభూమి న్యూస్:** రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవలే నియమితులైన అనుముల జగన్‌ను ఆదివారం పిఆర్ ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్నెస్ అండ్ ఎంపవరమెంట్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అసోసియేషన్ ఎన్నికల్లో 990 ఓట్ల మెజార్టీతో గెలవడం హైకోర్టు చరిత్రలో రికార్డు అని న్యాయవాదులకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. జగన్ స్వగ్రామమైన నిర్మల్ జిల్లాకు వెళ్లి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీ.ఆర్. ఫౌండేషన్ ఫౌండర్ పోనంపల్లి రవి, ఎం.డీ. కాటిపెల్లి శ్రీనివాస్, లాయర్లు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు

## బండి లక్ష్మీ జ్ఞాపకర్థంగా దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ

### భార్య,భర్తల ప్రేమకు నిదర్శనం బండి మల్లేష్ - మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి



**రామగిరి, మే 25 నవభూమి న్యూస్:** కల్వచర్ల గ్రామనికి చెందిన బండి మల్లేష్ వారి భార్య బండి లక్ష్మీ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారి జ్ఞాపకర్థంగా బండి మల్లేష్ కల్వచర్ల, లొంకకేశరం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సపాయి 16 మంది సిబ్బందికి దుస్తులు మరియు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఆదివారం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డితో కలిసి అందజేయడం జరిగింది.అంతరం మాట్లాడుతూ కల్వచర్ల గ్రామంలో జరుగుతున్న సేవ కార్యక్రమాలను చూసి ఈరోజు ఇంత పెద్ద కార్యక్రమాన్ని వారి భార్య బండి లక్ష్మీ జ్ఞాపకార్ధకంగా వారి భర్త బండి మల్లేష్ నిర్వహించడం చాలా గొప్ప విషయం అని తెలిపారు.భార్య భర్తలకు ప్రేమకు నిదర్శనంగా బండి మల్లేష్ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గ్రామ పంచాయతీ సపాయి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, వెన్నం శ్రీనివాస్,బండి శ్రీకాంత్, సురాం శ్రీనివాస్,బండి సంపత్,కుందరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని పరామర్శించిన మాజీ జడ్పిటిసి

**పరిగి,మే 25 (నవభూమి)-** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి బాగు లేకపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమం లో దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గురుచరణ్ గౌడ్, దోమ మాజీ పిఎ సి ఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ దాదాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఘోర రోడ్డుప్రమాదం - ఒకరి మృతి: ఇద్దరి పరిస్థితి విషమం





**కాటారం,మే 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం - నస్తూరుపల్లి మధ్య కాటారం పల్లె ప్రకృతి వనం సమీపాన జాతీయ రహదారి పై ఆదివారం రోజు మధ్యాహ్నం ఘోర రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వస్తున్న ఏపి 36 ఏటి 8456 నెంబర్ గల తవేరా కార్, కాళేశ్వరం నుండి పుష్కరాలకు వెళ్లి వస్తున్న సూర్యాపేట (నేరేడుచేర్ల)కు చెందిన కీయో కార్ లు ఎదురు ఎదురుగా డీ కొనడంతో తవేరా వాహనంలో ప్రయాణిస్తున్న భక్తులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు,కాటారం పోలీసు లు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి కి తరలించారు.డ్రైవర్ వాహనంలో చిక్కు కోగా జిసిబి సహాయంతో అతన్ని బయటకు తీసి పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక్కరూ మృతి చెందగా,ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు.ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా కాటారం పోలీసులు జిసిపి సహాయంతో రెండు కార్ లను రోడ్ పై నుండి ప్రక్కకు జరిపించారు.కియో కార్ లో ప్రయాణిస్తున్న భక్తులకు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు.కార్ లోని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో కార్ లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు బ్రతికి బయటపడ్డారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం పోలీసులు తెలిపారు

## ఆరోగ్యకర జీవనానికి కాళోజీ వాకర్స్ అడుగులు,

# యోగా శిక్షణ విజయవంతం

**మహబూబాబాద్ టౌన్ మే 25, నవభూమి ప్రతినిధి:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ జి వి ఎన్ చారి శిక్షణలో మే 11, 2025 నుండి 15 రోజులపాటు నిర్వహించిన ఉచిత యోగ శిక్షణ తరగతులు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ శిక్షణలో పాల్గొన్న వాకర్స్ సభ్యులు యోగ గురువు డాక్టర్ జి వి ఎన్ చారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ జి వి ఎన్ చారి ఎలాంటి పారితోషకం లేకుండా స్వచ్ఛందంగా 15 రోజులపాటు వివిధ యోగాసనాలను నేర్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ చారి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతిరోజూ యోగాసనాలు చేయాలని, శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. దీన్నే ప్రకృతి జీవన విధానం అని ఆయన అన్నారు.అధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గురువు గారు నేర్పించిన యోగాసనాలను ప్రతిరోజూ పాటించి, వాటిని జీవన విధానంలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన



కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పగడయ్య, దేవేందర్ రెడ్డి, తోలం వెంకటేశ్వర్లు, నేతుల వెంకన్న, జిలకర శ్రీహరి, సజ్జనం వెంకటేశ్వర్లు, రాచకొండ ఉపేందర్, వోలం విద్యాసాగర్, సామ సత్యం, వేముల రవీందర్, బద్రు, శ్రీధర్, గోనే శ్యామ్ రావు, మేడ వెంకటేశ్వర్లు, గాయకులు మా ఊరు మల్లేష్, తోడేటి వెంకన్న, దేవ్ సింగ్, రాంబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించే దిశగా ఒక ముందడుగుగా నిలిచింది

## కుర్తివాడలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాపన్నపేట-నవభూమి:** 16 ఏళ్ల క్రితం కలిసి చదివారు. ఆడుతూ పాడుతూ బాల్యాన్ని గడిపారు. 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకచోట కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వివరాల్లోకి వెళితే పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008-2009 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాడు విద్యాబోధన చేసిన గురువులను ఆహ్వానించి వారిని అత్యంత గౌరవంగా శాలువాలతో సత్కరించి వారి నుండి ఆశీర్వచనాలు తీసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు వారి వారి గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను ఒకరితో మరొకరు పంచుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ సహపంక్తి భోజనం చేశారు. రోజంతా ఆనందంగా గడిపిన వారు మాట్లాడుతూ చిన్నప్పటి స్నేహితులందరం ఒకచోట కలిసి రోజంతా గడపడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, శివరాజ్, సంతోష్ కుమార్, సీతారాములు, పిఈటి మధు, సల్మాన్ రాజ్, పెంటయ్య, విమల మరియు పూర్వ విద్యార్థులు



రేవతి, దివ్య, రజిత, అర్చన, శ్రీలత,సతీష్ కుమార్,సద్దాం హుస్సేన్, నవీన్ రెడ్డి, ముజీబ్, ఇమ్రాన్, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కారేపల్లి, నవభూమి,మే 25:** మండల పరిధిలోని మాదారం కే.వీ. విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2004-2005 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి గురువులను పూర్వ విద్యార్థులు పాఠశాల నుండి మేళ,తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో గ్రామంలో గల కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సభా స్థలానికి పూలు చల్లుతూ తీసుకెళ్లి సాధారంగా ఆహ్వానించారు.ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 ఏళ్ల కిందట పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అంతా ఒకే వేదికపై చేరుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, మెమంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రంగారావు, ఇన్చార్జి పగడాల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రావుల శ్రీను, సంగమూరి రామకృష్ణ,బానోత్ శంకర్, , పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాడ బలిజ సేవా సంఘం 25వ వార్షికోత్సవ వేడుకలు



**మంగపేట,మే 25(నవభూమి ):** మంగపేట మండలం కత్తిగూడెం గ్రామంలో ఆదివారం వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షుడు రాంప్రసాద్ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం 25 వ వార్షికోత్సవం సంద ర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డర్ర దామోదర్ ఉ పాధ్యక్షుడు గారా ఆనంద్ ముఖ్య సల హాదారు గగ్గురి రమ ణయ్య తోటమల్లి కార్జున రావు ముఖ్య అతిధులుగావిచ్చేసికేక్ కట్ చేసి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి క కలాల రాంబాబు, మండల నాయకులు వల్లి శ్రీనివాసరావు, కనుగొన్న రాము,గౌ రారపు లవకుమార్, వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆది నారా యణ, గ్రామస్తులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు: కుల్కచర్ల మండల ఎస్ఐ రమేష్



**పరిగి,మే 25 (నవభూమి)-** ఆదివారం తెల్లవారుజామున విశ్వసనీయ సమాచారం మేరకు కుల్కచర్ల మండలం బొమ్మిరెడ్డి పల్లి గ్రామ పరిధిలో ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి:ఎస్ఐ




**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుడిపెల్లి గ్రామంలో ఆదివారం రోడ్డు భద్రత కమిటినీ పట్టణ ఎస్ఐ రాజశేఖర్, రెండవ ఎస్ఐ లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు ప్రయాణాలు చేసేప్పుడు మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వెళ్లవద్దని, త్రిబుల్ డ్రైవింగ్ చేయవద్దని, మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం లాంటివి చేయవద్దని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. రోడ్డు ప్రమాదలకు గురికాకుండా వాహనదారులు తప్పనిసరిగా పాటించవలసిన ట్రాఫిక్ నియమాలను వివరించారు. అనంతరం గ్రామపెద్దలను, యువకులను, వాహనదారులను కలిపి రోడ్డు భద్రత గ్రామ కమిటీగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎఎస్ఐ వెంకయ్య, హెడ్ కానిస్టేబుళ్లు జంగు, అంకయ్య, రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మంథనిలో బీసీల అణచివేతకు మంత్రి కుటుంబమే కారణం

- మంథనికి వెళ్తున్న అంటే సన్నిహితులు జాగ్రత్త అని హెచ్చరించింద్రు
- మంథనిలో ఎంతటి విపత్కర పరిస్థితులున్నాయి
- చేనేత శాఖ అవినీతిలో కూరుకుపోయింది
- చేనేత కార్యదర్శిపై సీబీఐ ఎంక్వయిరీ వేయాలి
- 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుంటే కాంగ్రెస్‌ను బొందపెడ్తం
- బీసీ ఆజాదీ ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ హెచ్చరిక



**రామగిరి, మే 25 నవభూమి న్యూస్:** రామగిరి: మంథనిలో బీసీల అణచివేతకు మంత్రి శ్రీధర్‌బాబు కుటుంబమే ప్రధాన కారణమని బీసీ ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ ఆరోపించారు. వాంకిడి నుండి అలంపూర్ వరకు చేపట్టిన బీసీల మేలుకొలుపు యాత్రలో భాగంగా ఆదివారం సెంటినరీకాలనీకి చేరుకున్న సంజయ్‌కుమార్ అంబేద్కర్-పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అమరవీరుల స్థూపానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రథయాత్రలో భాగంగా తాను ఈ రోజు మంథనిలో పర్యటిస్తున్నా అని చెబితే మంథనికి వెళ్తున్నావ్ జాగ్రత్త అని హెచ్చరించారంటే మంథనిలో ఎంతటి విపత్కర పరిస్థితులున్నాయో అర్థమవుతుందన్నారు. మంథనిలో తరాలు బీసీల అణచివేతకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు కుటుంబమే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. తాను మంథనికి వెళ్తే ఖచ్చితంగా మంత్రి శ్రీధర్‌బాబును కలవాలని నాకు అనేక ఫోన్‌కాల్స్, బెదిరింపు కాల్స్ వచ్చాయని ఆయన తెలిపారు. తాను మంత్రిని కలువాలంటే ఖచ్చితంగా కలుస్తా అని, కానీ దానికంటే ముందు ఆయన సతీమణి ప్రాతినిథ్యం వహిస్తున్న చేనేత శాఖకు సంబంధించి అనేక మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దానికి సంబంధించిన అధికారిగా ఆమె వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ ఖాయిలా పరిశ్రమలా మారిందని, సిరిసిల్ల ఉరిసిల్లగా మారినా చేనేత మంత్రి గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. చేనేత శాఖలో వేల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఈ విషయంపై సీబీఐ ఎంక్వయిరీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మేమెంతో మాకంత అనే నినాదంతో తాను వందల కిలోమీటర్లు రథయాత్ర చేపట్టానని బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన 18 హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల లాగే బీసీల రిజర్వేషన్‌ను సైతం అటకెక్కించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే రాబోయే జనరల్ ఎన్నికలలో ప్రతి జనరల్ సీట్‌లో బీసీలను పోటీకి నిలిపి కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తామని ఆయన హెచ్చరించారు. బీసీల మేలుకోలుపు యాత్ర పార్టీల కతీతంగా బీసీల అభ్యున్నతి కోసం నిర్వహిస్తున్నామని, ఎక్కడ బీసీ చట్టసభలకు పోటీ చేస్తే అక్కడ బీసీలంతా పార్టీలకతీతంగా బీసీలను గెలిపించుకోవడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం యాత్ర ముత్తారం మీదుగా కొయ్యూరు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, నాయకులు శంకర్‌లాల్, గౌతం శంకరయ్య, చెల్కల జవహర్, వేగోలపు మల్లయ్య, ధర్మల రాజసంపత్, మేడగోని రాజన్న, గాజుల ప్రసాద్, ఆసం తిరుపతి, సైండ్ల సత్యం, దామెర శ్రీనివాస్, గద్దల శంకర్, కొండవేన ప్రభాకర్, నూనె రాజేశం, మల్యాల మోహన్, స్వామి, బొంకూరి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకోం

- పట్టణ కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం మొదటగా అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతికి సంతాపం తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ%శీ% ఐఎన్ టియుసి నాయకులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పైన చేసిన విమర్శలను పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున ఖండించారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవంలో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రోటోకాల్, ఫ్లెక్సీల్లో విస్మరించి యావత్ దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనను వ్యక్తం చేశారు. దళిత ఎంపీకి అవమానం జరిగినప్పుడు ఐఎన్ టియుసి కార్మిక సంఘం మద్దతు ఇవ్వకుండా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పైన నిరాధార ఆరోపణలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఏడు నియోజకవర్గాల్లో ఎంపీగా ఉన్నప్పుడు ఆయనకి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకుండా,కుట్రపూరిత రాజకీయాలను చేసే నాయకులకు, అధికారులకు మద్దతుగా ఉంటూ, వారి స్వార్థపూరిత రాజకీయాల్లోకి ఎంపీ, ఎమ్మెల్యేను లాగడం సిగ్గుచేటని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అనంతరం జరిగిన పరిణామాలలో ఎవరు పాలుపంచుకోకుండా ఎమ్మెల్యే వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయటానికి, చెన్నూరు ప్రాంత%శీ% అభివృద్ధి కోసం పాటుపడే ఎమ్మెల్యే వివేక్ గురించి ఇష్టారితిన మాట్లాడడం సరైంది కాదని మండిపడ్డారు. ఐఎన్ టియుసి ప్రెస్ మీట్ లో నాయకులు కార్మికుల గురించి మాట్లాడాలి కానీ, వారి పరిధిలోని అంశాలు కాంగ్రెస్ పార్టీ గురించి, ఎమ్మెల్యే గురించి, ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడటం ఏంటని నిలదీశారు. ఇప్పుడున్న ఐఎన్ టియుసి నాయకులు వివిధ అనుబంధ సంఘాలలో పదవుల కోసం పార్టీలు మారిన విషయం అందరికి తెలుసనీ ఏద్దేవా చేశారు. కాంపెల్లి సమ్మయ్య నువ్వు ఇదే నియోజకవర్గం లో ఉన్నావు, నీకూ ఎమ్మెల్యే ఎన్ని సార్లు వస్తున్నారో,అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారో కళ్లకు కనిపించట్లేదా. కార్యకర్తలను, ప్రజలను పట్టించుకోవట్లేదు అని నిరాధారణమైన ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు , జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, పలిగిరి కనకరాజు, గోపు రాజం, ఐఎన్టియుసి నాయకులు చంద్రగిరి ఎల్లయ్య,ఆకుల రాజన్న,మెట్ట సుధాకర్,బత్తుల వేణు, లాడెన్,కుర్మ సురేందర్,బొద్దుల ప్రేమ్ సాగర్,రామ కృష్ణ,బోనగిరి రవీందర్, భాస్కర్ రాంసాయి, మస్కం సంపత్,కనుకుంట్ల కనకయ్య, కుదిరే రామస్వామి,కాసర్ల ప్రకాష్,నర్రా శ్రీనివాస్, మధునయ్య మహిళా నాయకులు దీప, సునీత ,శారద కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

## నివాళులు అర్పించిన దోమ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు



**పరిగి,మే 25 (నవభూమి)** దోమ మండల పరిధిలోని బొంపల్లి మాజీ ఎంపిటిసి రాములు మాతృమూర్తి లక్ష్మమ్మ (70) అనారోగ్యంతో మరణించడం జరిగింది.మరణించిన విషయం తెలుసుకొన్న దోమ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి,పిఏసీఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి,దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ పార్థివా దేహానికి నీవాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, పవన్ యాదవ్, డప్పు రమేష్,శ్రీనివాస్, షేర్ ఖాన్, అనంతయ్య, మోహిన్ పాషా, బాలరాజ్, నరేందర్, నరేష్ ,శ్రీనివాస్, మల్లేషం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం




**మంగపేట, మే 25(నవభూమి ):** మంగపేట మండలం కమలాపురం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో 2000-01 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న 25ఏళ్ల తర్వాత అ 'పూర్వ'విద్యార్థుల సమ్మే ళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 25 సంవత్స రాల తర్వాత అందరూ ఒక వేదికపై వచ్చి గతస్మృతులను నెమరవేసుకున్నారు. ఉద్యోగ, వ్యాపారరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి వాళ్లు కూడా దశాబ్ధాల తర్వాత కలవడంతో ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని తన్మయత్వంలో మునిగి తేలారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.25 ఏళ్ళ తర్వాత కలుసుకున్న విద్యార్థుల సంతోషాల మధ్య అపూర్వ సమ్మేళనం కన్నులపండువగా జరిగింది.ఈ కార్యక్రమం లో ఆళ్ల సుధాకర్,గూడూరు రంజిత్, బంగారి రాజు, నరేష్, రవి, కోటి, రాజు, ఆదినారాయణ, సుబ్బు, యాకయ్య, కగేశ్వర్ రావు, సూర్యప్రకాష్, మొదలైన విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విజయవంతమైన మినీ జాబ్‌మేళా

**గద్వాల న్యూటౌన్, మే 25(నవభూమి ):** జిల్లా కేంద్రంలోని జిల్లా ఉపాధికల్పనా కార్యాలయంలో శనివారం నిర్వహించిన మినీ జాబ్‌మే ళా విజయవంతం అయినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఇందు లో మొత్తం పోస్టులు 115 ఉండగా, నిరుద్యోగు లు 68 మంది హాజరయ్యారు. దాదాపు వంద మందికి పైగా అభ్యర్థులు వచ్చినప్పటికీ సకాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడంతో వారు ఉద్యోగాలకు అనర్హులుగా మిగిలారు. ఇందులో వివిధ కంపెనీలకు సంబంధించి 36మంది సెలక్ట్ కాగా ఇందులో మొదటగా 15మంది ఉద్యో గం చేసేందుకు ఒప్పుకున్నారు, మిగితా వారు కూడా రెండు, మూడు రోజుల్లో ఉద్యోగంలో చేరతారని అన్నారు. సెలక్ట్ అయిన వారికి త్వరలోనే ఆఫర్ లెటర్స్ పంపుతామని తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



**పాపన్నపేట-నవభూమి:** మేతకు వెళ్లిన పాడిగేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఈ సంఘటన పాపన్నపేట మండలంలోని కుర్తివాడ శివారులో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పుట్టి వెంకటేశం వ్యవసాయంతో పాటు పాడి గేదెల ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజూ మాదిరిగానే ఆదివారం గేదెలను మేతకు తీసుకెళ్లగా గ్రామ శివారులోని ఓ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృత్యువాత పడింది. విద్యుత్ అధికారులు మరియు గ్రామ పశువైద్యాధికారి అవారి రాకేష్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. విద్యుత్ అధికారులు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.

# బాధిత కుటుంబానికి సాయం



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని స్థానిక 20వ వార్డ్ నాగార్జున కాలనికి చెందిన నైతం బాపు కుమారుడు, నైతం విష్ణు ఇటీవల మరణించాడు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపు రాజం,యూత్ కాంగ్రెస్ నాయకులు మొకేనపెల్లి రామకృష్ణ, బోనగిరి రవీందర్, ములుపొజు భాస్కర్, రామ్ సాయి, అనిరుధ్, మహిళ నాయకురాళ్లు పుష్ప,సునీత, సృజన,రాజేశ్వరి తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# ఎంఎంటీఎస్ పనుల్లో ముందడుగు

## రూ.464 కోట్లతో నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా

**భువనగిరి టౌన్ నవభూమి-** జిల్లా వాసుల ఎంఎంటీఎస్ కల సాక్షాత్కారం కాబోతుంది. మొదటగా ఘట్కేసర్ నుంచి భువనగిరి వరకు ఆ తర్వాత యాదాద్రి (రా యిగిరి) స్టేషన్ వరకు పొడిగించిన ఎంఎంటీఎ స్ పనుల్లో భారీ ముందడుగు పడింది. దీంతో యాదాద్రి స్టేషన్ పునరభివృద్ధి పనులు కూడా వేగవంతమయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఘట్కేసర్ నుం చి భువనగిరి వరకు రూ.330కోట్లతో రైల్వే శాఖ ఎంఎంటీఎసను ప్రతిపాదించింది. ఈ మొత్తం లో రూ.220కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, మిగతా రూ.110కోట్లు కేంద్ర ప్రభుత్వం వాటాగా పనులు చేపట్టాల్సి ఉండే ది. కానీ తనవంతు వాటా నిధులను నాటి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంలో విముఖత చూపడంతో కేంద్రమే ఎంఎంటీఎస్ పనులను చేపడుతుందని, 2023 లో నాటి, నేటి కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈక్రమంలో రాష్ట్రంలోని మూడు అమృత్ రైల్వేస్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ఈ నెల 22న ప్రారంభించిన నేపథ్యంలో పెరిగిన అంచనా వ్యయంతో రూ.464 కోట్లతో కేంద్రమే ఎంఎంటీఎసలను చేపడుతున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మరోమారు స్పష్టం చేయగా, మూడో లైన్ లైవ్ లొకేషన్ సర్వేకోసం రైల్వే శాఖ రూ.30కోట్లు విడుదల చేయడంతో పనులపై స్పష్టత వచ్చినట్లయింది. ఊపందుకోనున్న యాదాద్రి అమృత్ స్టేషన్ అభివృద్ధి పనులు ఎంఎంటీఎస్ పనులపై స్పష్టత రావడంతో యాదాద్రి స్టేషన్ అమృత్ పనులు ఊపందుకోనున్నాయి

# మూడు నెలల బియ్యం.. ఒకేసారి

## జిల్లాలో మొత్తం 2,18,963 రేషన్‌కార్డులు 13,517.796 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అవసరం, పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు, వర్షాకాలంతోపాటు ప్రకృతి విపత్తుల దృష్ట్యా నిర్ణయం

**యాదాద్రి -నవభూమి:** వర్షాకాలంతోపాటు ప్రకృతి విపత్తుల దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుం డా ఉండేందుకు మూడు నెలలకు సం బంధించిన రేషన్ (ఆహారభద్రతా కార్డు లు) బియ్యాన్ని ప్రభుత్వం ఒకేసారి పంపి ణీ చేయనుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల తో రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు జిల్లా అధికారులను సమాయత్తం చే సింది. జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ 25లోగా పంపిణీ చేసే లా ప్రణాళికలు రూపొందించింది. ఈ మేరకు ఆన్‌లైన్ అలాట్‌మెంట్ ఇచ్చింది. జిల్లాలో మొత్తం 515 రేషన్ దుకాణాలున్నా యి. జిల్లాలో మొత్తం 2,18,963 రేషన్‌కార్డులున్నాయి. ఇటీవల ప్రభుత్వం నూతనంగా రేషన్‌కార్డులను జారీచేసింది. జిల్లాలో మొత్తం 1,640 వరకు కొత్త కార్డులను మంజూరు చేసింది. అయితే ప్రభుత్వం ఏప్రిల్ నెల నుంచి రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. ఈనేపథ్యంలో జిల్లాలోని యూనిట్లకు సరిపడా సన్న బియ్యం అందుబాటులో ఉన్నాయా? ఎంత వరకు సేకరించాల్సి ఉంటుందన్న సమగ్ర సమాచారాన్ని సేకరిస్తోంది. జిల్లాలో మూడు నెలల బియ్యాన్ని పంపిణీ చేయాలంటే 13,517.796 మెట్రిక్ టన్నుల మేరకు బియ్యం అవస రం. ఈ నేపథ్యంలో రేషన్‌షాపుల వారీగా ఎంత మేరకు బియ్యాన్ని సరఫరా చేయాలన్న అంశంపై అధికారులు లెక్కలు తీస్తున్నారు. జిల్లాలోని పలు గోదాముల్లో నిల్వ ఉన్నవాటితోపాటు ఇంకా ఎంత మేరకు బియ్యం అవసరమవుతాయో అధికారులు అంచనా వేస్తున్నారు. నెలకు దాదాపు 4400 మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో మూడు నెలలకు సరిపడా బియ్యం 13,517మెట్రిక్ టన్నులను రేషన్ షాపుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వం ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ చేస్తుండటంతో లబ్ధిదారుల నుం చి డిమాండ్ పెరిగింది. రేషన్ దుకాణాల్లో సైతం మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉంచడానికి స్థలం ఉందా? అనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. నిల్వకోసం గదులు అద్దెకు తీసుకుంటారా? లేక విడతల వారీగా బియ్యం పంపిణీ చేయాలా? అన్నదానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**పొరుగుజిల్లాల నుంచి బియ్యం దిగుమతి**

జిల్లాలో రేషన్‌కార్డుదారులకు పంపిణీకి సరిపడా సన్న బియ్యం నిల్వలు లేవు. ఈ నేపథ్యంలో పొరుగున ఉన్న జనగాం, వరంగల్, నల్లగొండ జిల్లాల నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఇందుకు సంబంధించి ఈ నెల 24వ తేదీ నుంచి రేషన్‌షాపులకు బియ్యం సరఫరా ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేశారు. రేషన్ కార్డుదారులకు జూన్ 25వ తేదీ నుంచి మూడునెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి సంబంధిత రేషన్ షాపుల ద్వారా పొందేలా తగిన ప్రణాళికలు రూపొందించారు.

**మూడునెలల బియ్యం ఒకేసారి పంపిణీ :జి.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ**

ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్‌కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పంపిణీ చేయాలి. జిల్లాకు మూడు నెలలకు సన్న బియ్యం 13,517 మెట్రిట్ టన్నులు అవసరం. జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు లేవు. పొరుగున ఉన్న జనగాం, వరంగల్, నల్లగొండ జిల్లాల నుంచి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ నెల 24నుంచి అన్ని రేషన్‌షాపులకు సన్నబియ్యం తరలిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జూన్ 25వ తేదీ నుంచి సన్న బియ్యం రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేయనున్నాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

# ఉపాధి హామీలో కొలతల పద్ధతి వద్దు

**కారేపల్లి,నవభూమి మే25:** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొలతలు పద్ధతి రద్దుచేసి రోజువారి కూలీ 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేసగాని ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం గాంధీనగర్ లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేని సమయంలో కుటుంబానికి ఆసరాగ ఉంటుందని పేదలు ఉపాధి పనికి వస్తున్నారన్నారు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు కల్పించ పోవటంతో ఎర్రని ఎండలోనే కూలీలు పనులు చేస్తున్నారని తెలిపారు. ఎండల వేడికి తీసుకువెళ్లిన మంచినీరు కూడా వేడెక్కి తాగ లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించకపోగా ఫోటో పద్ధతి అంటూ కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కూలీ పైకం చెల్లింపులో కూడా తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు.